గడ్డం సమ్మయ్యను సన్మానిస్తున్న కళాకారులు

పద్మశ్రీ గడ్డం సమ్మయ్యకు సత్కారం

దేవరుప్పుల, జనవరి 30: చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల పద్మశ్రీ అవార్డు ప్రకటించిన నేపథ్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఘనంగా సన్మానించారు. మండలంలోని అప్పిరెడ్డిపల్లిలో మంగళవారం సమ్మయ్యను కలిసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు జనగామ శంకర్, గట్టగళ్ల సంజీవ, బానోత్ గణేశ్, పిన్నింటి రత్నం, కారుపోతుల సోమన్న, పన్నీరు శ్రీనివాస్, కెమిటి కనకరాజు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్

బచ్చన్నపేట, జనవరి 30 : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేశ్‌కుమార్ మంగళవారం హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ముఖ్యమంత్రితో ఆవిష్కరింపచేశారు. అనంతరం వాస్విక్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను నరేశ్‌కుమార్ వివరించారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందిస్తూ ఫౌండేషన్‌కు ప్రభుత్వం తరపున సహకారం అందిస్తామని తెలిపారు. ఆయన వెంట వైస్‌చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి, ఫౌండేషన్ సలహాదారులు చిలువేరు వెంకటప్పారావు ఉన్నారు.

అందరి సహకారంతో తాటికొండ అభివృద్ధి

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 30 : ప్రజల ఆశీర్వాదం, ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో తాటికొండలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేశామని సర్పంచ్ చల్లా ఉమాసుధీర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తాటికొండలో సర్పంచ్ చల్లా ఉమాసుధీర్ రెడ్డి, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డితోపాటు జీపీ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లను స్థానికులు ఘనంగా సన్మానించారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతోపాటు సొంతంగా అభివృద్ధి పనులు చేశామన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

తాటికొండలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఘనపురం సత్తెమ్మ, కొండం కొమురయ్య, నలిమెల బొందమ్మ కుటుంబాలను వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, సర్పంచ్ చల్లా ఉమా మంగళవారం పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఉపసర్పంచ్ మారపాక రాములు, ఉమ్మగోని రాజు, బర్మ రాజు, ఎడమ రమేశ్ పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి

జనగామ చౌరస్తా, జనవరి 30 : ప్రభుత్వ వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీలు, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు సంబంధించిన మెస్ బిల్లులతోపాటు పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. మంగళ వారం కలెక్టరేట్ ఎదుట విద్యార్థులతో ఆందోళన నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్యకు నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పెంచిన మెస్‌ఛార్జీలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలన్నారు.

బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డుల ప్రదానోత్సవం

జనగామ చౌరస్తా, జనవరి 30 : జనగామ పట్టణంలోని సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో ఇటీవల నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకల్లో 1500 మంది విద్యార్థులకు మంగళవారం 'బెస్ట్ పర్ఫార్మెన్స్' అవార్డులను ప్రదానం చేసినట్లు ప్రిన్సిపాల్ ఫాదర్ ఎన్ మరియ జోసెఫ్ తెలిపారు. రజతోత్సవ వేడుకల్లో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనల్లో విద్యార్థులు ప్రతిభకనబర్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండీ సర్దార్‌ఖాన్, ప్రవీణ్‌రెడ్డి, విజయ్, ప్రమీల, రేఖ, రాంబాబు పాల్గొన్నారు.

డ్రైవర్ నిర్లక్ష్యంతో బోర్‌వెల్ కార్మికుడి మృతి

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 30 : నిద్రిస్తున్న కార్మికుడిపై నుంచి బోర్‌వెల్ వాహనాన్ని డ్రైవర్ అజాగ్రత్తగా నడుపడంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మండలంలో జరిగింది. సీఐ సట్ల రాజు తెలిపిన వివరాల ప్రకారం.. చత్తీస్‌గఢ్ రాష్ట్రం గరియంబాంద్ జిల్లా గోనాగరిభా గ్రామానికి చెందిన రత్తమందవి(23)తోపాటు మరికొందరు హైదరాబాద్‌లోని హయత్‌నగర్‌కు చెందిన శ్రీ వినాయక బోర్‌వెల్స్‌లో కొంత కాలంగా పని చేస్తున్నారు. మండలంలోని శివునిపల్లికి చెందిన తోట రవి వ్యవసాయ బావి వద్ద మంగళవారం తెల్లవారుజామున 2.30గంటల ప్రాంతంలో బోరు వేశారు. ఈ క్రమంలో నిద్రిస్తున్న రత్తమందవిపై నుంచి బోర్‌వెల్ వాహనాన్ని డ్రైవర్ అజాగ్రత్తగా నడిపాడు. దీంతో రత్తమందవి అక్కడికక్కడే మృతి చెందాడు. కార్మికుల ఫిర్యాదు మేరకు లారీ ఓనర్, డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సట్ల రాజు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

REAL ESTATE

HOSTEL FOR SALE

★సుబేదారి నందు గల గర్ల్స్ హాస్టల్ ఫర్నిచర్‌తోని అమ్మబడును. హాస్టల్లో ఉండి వంట చేయుటకు వంట మనిషి కావలెను. (లేడీస్). సంప్ర. సెల్: 8328620934
NTW-323251

★ WGL, కొత్తవాడ, లక్ష్మీగార్డెన్స్ ఫంక్షన్ హాల్ దగ్గర గ్రౌండ్‌ఫ్లోర్ :1 – సింగిల్ బెడ్ రూం & 1– డబుల్ బెడ్‌రూం, 1st ఫ్లోర్ 2–పోర్షన్స్, డబుల్‌బెడ్ రూమ్, పెంట్‌హౌస్ 1 – డబుల్ బెడ్‌రూం, పార్కింగ్ సౌకర్యం, గ్రౌండ్‌ఫ్లోర్ 1 కార్ & 3 బైక్స్, సెల్ : 9704643450/9652979107
KMM-10571

★ WGL, కొత్తవాడ, లక్ష్మీగార్డెన్ ఫంక్షన్ హాల్ దగ్గర గ్రౌండ్‌ఫ్లోర్ విత్ పార్కింగ్, 3– కార్స్ పార్కింగ్ & 10 బైక్స్ పార్కింగ్, గ్రౌండ్ ఫ్లోర్ 2 డబుల్ బెడ్ రూమ్స్, 1st ఫ్లోర్ – 3 డబుల్ బెడ్‌రూమ్స్, IInd ఫ్లోర్ –3 డబుల్ బెడ్‌రూమ్స్ సెల్ : 9704643450/9652979107
KMM-10570

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319428

CHANGE OF NAME

★I, GANDHAM NEELIMA (New Name), previously called THOTA NEELIMA (Old Name), R/o. Flat No. 301, Jaganmatha White House Apartments, Pochamma-maidan, Warangal-506002, for all purposes.
NTW-14005

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

అందరం కలిస్తేనే పట్టణ అభివృద్ధి

- ఎన్నికల వరకే రాజకీయాలు
- జనగామ మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

మున్సిపల్ సర్వసభ్య సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు, (ఇన్‌సెట్‌లో) మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

దివ్యాంగులకు త్రిచక్రవాహనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జడ్పీ , మున్సిపల్ చైర్‌పర్సన్లు గిరబోయిన భాగ్యలక్ష్మి , పోకల జమున

జనగామ, జనవరి 30 (నమస్తే తెలంగాణ) : అందరం కలిసి పనిచేస్తేనే జనగామ పట్టణ అభివృద్ధి సాధ్యమని, రాజకీయాలు, విభేదాలను ఎన్నికల వరకే పరిమితం చేసి అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడి ప్రజలకు సేవ చేద్దామని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం చైర్‌పర్సన్ పోకల జమున అధ్యక్షతన ఏర్పాటు చేసిన జనగామ మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ తొమ్మిదిన్నరేళ్లు గత కేసీఆర్ ప్రభుత్వం పట్టణీకరణ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఫలితంగానే దేశంలోనే తెలంగాణకు 18అవార్డులు దక్కాయని తెలిపారు. ఫాస్ట్ మూవింగ్ సిటీగా జనగామ మున్సిపల్‌కు దేశంలోనే 3వ స్థానం దక్కిందన్నారు. అభివృద్ధి అనేది నిరంతరం జరిగే ప్రక్రియ అని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే జనగామ పట్టణం అద్భుతమైన అభివృద్ధి సాధించిందన్నారు. వివిధ అభివృద్ధి పనులకు విడుదలైన నిధులు, ఖర్చుచేసిన వివరాలు, పెండింగ్ పనులు, వాటికి గల కారణాలను సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లతో మాట్లాడి పూర్తిచేసేలా చూస్తానని ఆయన చెప్పారు. మున్సిపల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అంశాలపై అధికారులతో ప్రత్యేకంగా సమీక్షించి పనులు వేగంగా పూర్తిచేసేలా చేస్తానని పల్లా చెప్పారు. పట్టణంలో ఇంకా రోడ్లు, డ్రైనేజీలు బాగు చేసుకోవాల్సి ఉందని, పట్టణ సందరీకరణ, అభివృద్ధిపై గత ప్రభుత్వం బ్రహ్మాండమైన ప్రగతి సాధించిందని తెలిపారు. పెరుగుతున్న జనాభా, గృహ సముదాయాలకు అనుగుణంగా పట్టణ అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేద్దామన్నారు. అందరం కలిస్తే అభివృద్ధి సాధ్యమని, సిద్ధాంతాలు, నినాదాలు, విమర్శలు, ఆరోపణలను కేవలం ఎన్నికల వరకే పరిమితం చేసి ఆ తర్వాత అందరం కలిసి రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కోసం పనిచేద్దామని ఎమ్మెల్యే పల్లా అన్నారు. ప్రధానంగా పట్టణ వార్డుల్లో కోతులు, కుక్కల బెడదపై పలువురు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆరు ఎజెండా అంశాలను కౌన్సిల్ ఆమోదించింది. సమావేశంలో మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్ చంద్రమౌళి, మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముడి బోధనలు ఆదర్శనీయం

గాంధీ మహాత్ముడి బోధనలు ఆదర్శనీయమని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీచౌక్ వద్ద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ గాంధీని ఆదర్శంగా తీసుకుని ఆయన చూపిన బాటలో యువత పయనించాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, వైస్‌చైర్మన్ రాంప్రసాద్, కౌన్సిలర్లు బండ పద్మ, ప్రేమలతారెడ్డి, సుమలత, అనిత, నాగరాజు, రమ, చంద్రకళ, పాండు, దయాకర్, సమద్, బీ శ్రీనివాస్, కమలమ్మ, కర్రె శ్రీనివాస్, జే లక్ష్మి, రహేలా పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో నివాళులు..

గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, కంచ రాములు పాల్గొన్నారు.

దివ్యాంగులకు త్రిచక్ర వాహనాలు పంపిణీ..

సంకల్ప బలంతో ముందుకు సాగితే విజయం సాధించవచ్చని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో జడ్పీచైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునతో కలిసి దివ్యాంగులకు ఉచితంగా సహాయ ఉపకరణాలు పంపిణీ చేశారు. నలుగురికి రెట్రో మోటర్ ఐజడ్ వెహికల్స్, ఇద్దరికి బ్యాటరీ వీల్ చైర్లు, ఇద్దరికి వినికిడి యంత్రాలు, ముగ్గురికి ట్రైసైకిళ్లు, ఆరుగురికి ఆర్థిక పునరావాస పథకం చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి జయంతి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్‌రెడ్డి, కౌన్సిలర్ దయాకర్, నాయకులు ఉడుగుల నర్సింహులు, గంగాభవాని, ఉల్లెంగుల సందీప్, సెవెల్లి మధు, సోమేశ్వర్, దివ్యాంగుల సంఘం నాయకులు పంతులు ప్రభాకర్‌రావు, సుమతి, సమ్మయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లా మార్నింగ్ వాక్..

యోగా, మార్నింగ్ వాక్, వ్యాయామం వంటివి శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బతుకమ్మకుంటలో మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి మార్నింగ్ వాక్ చేస్తూ పార్కులోని సౌకర్యాల గురించి వాకబు చేశారు. పార్కులను సంరక్షించుకోవడం మనందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

చిల్పూరులో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు కృషి

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



సర్పంచ్‌లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి, అధికారులు

చిల్పూరు, జనవరి 30 : కొత్తగా ఏర్పడిన చిల్పూరు మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు కృషి చేస్తానని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ బొమ్మిశెట్టి సరితా బాలరాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా కడియం శ్రీహరి హాజరయ్యారు. ముందుగా దివంగత జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి మృతికి మండల సభ సంతాపం తెలిపిన అనంతరం శ్రీహరి మాట్లాడుతూ మండలంలో ఏఏ పంటలు ఎన్ని ఎకరాల్లో సాగవుతున్నాయని వ్యవసాయ అధికారిని అడిగి తెలుసుకున్నారు. రైతుబంధు పథకంలో ఇంకా ఎంతమందికి సాయం అందాల్సి ఉందని తెలుసుకున్నారు. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు ఎందుకు చేయడం లేదని పీఆర్ ఏఈ నరేశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. లింగంపల్లి, వంగాలపల్లి, కృష్ణాజిగూడెంలో పనులు జరిగి రెండేళ్లయినా ఎంబీ రికార్డులు చేయడం లేదని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సభ దృష్టికి తెచ్చారు. దీనిపై ఎమ్మెల్యే కడియం స్పందిస్తూ గత పీఆర్ ఏఈ బదిలీ అయిన నేపథ్యంలో బాధ్యతలు చేపట్టిన మీరు పెండింగ్ బిల్లులు అందేలా చూడాలని కోరారు. అనంతరం పీఆర్ డీఈ రాజ్‌గోపాల్‌తో కడియం ఫోన్‌లో మాట్లాడారు. తాను విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు చిల్పూరులో కేజీబీవీని ఏర్పాటు చేశానన్నారు. లింగంపల్లి రిజర్వాయర్ నిర్మాణ ప్రతిపాదనను తాను రద్దు చేయించినట్లు కొందరు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీనిని ప్రజలు నమ్మవద్దని ఆయన కోరారు. వెంకటేశ్వరపల్లె నుంచి వెంకటాద్రిపేట వరకు డబుల్ రోడ్డు మంజూరు చేసేలా కృషి చేస్తానని శ్రీహరి వివరించారు. సర్పంచ్‌లు చేసిన అభివృద్ధి పనుల బిల్లులు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం పదవీకాలం ముగుస్తున్న సర్పంచ్‌లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సరితాసర్సింహులు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, ఎంపీసీటీల ఫోరం మండల అధ్యక్షుడు కంకటి రవీందర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు

స్థానిక బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, దేవస్థాన మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మండల కేంద్రంలోని కీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి 30 గుంటల స్థలం అందించిన ఉద్దెమారి బాలయ్య స్మారక విగ్రహాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు.

'కేంద్రప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలి'

పాలకుర్తి, జనవరి 30: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సింగారపు రమేశ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని చిట్యాల ఐలమ్మ సార్మక భవనంలో నిర్వహించిన సదస్సుకు సోమసత్యం, పనికర రాజు అధ్యక్షత వహించారు. రమేశ్ మాట్లాడుతూ కేంద్రంలో పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించకపోవడమే కాకుండా ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేట్‌పరం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తున్నదన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వచ్చే నెల 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కోరారు. నాయకులు చిట్యాల సోమన్న, మాచర్ల సారయ్య, ముస్కు ఇంద్రారెడ్డి, శ్రీలత, కొమురయ్య, ఐలయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ నాగజ్యోతి, సర్పంచ్ సునీత

ప్రజల ఆశీర్వాదంతోనే అభివృద్ధి

బచ్చన్నపేట, జనవరి 30 : ప్రజల ఆశీర్వాదంతో కట్కూర్ గ్రామ ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందని, అభివృద్ధి పనులు జరిగాయని సర్పంచ్ ముశిని సునీతారాజుగౌడ్ అన్నారు. రూ.22 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎంపీపీ బావండ్ల నాగజ్యోతీకృష్ణంరాజు, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, స్థల దాతలు లింగంపల్లి సిద్ధయ్య, రాఘవులు, యాదగిరి, మల్లేశం, చంద్రయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఐదేళ్లు గ్రామ ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగినందుకు సంతృప్తిగా ఉందన్నారు. ఉప సర్పంచ్, వార్డు, కోఆప్షన్ సభ్యులు, ప్రజలు అందించిన సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఒగ్గు అయ్యాలం, కుమారస్వామి, విజయానాగభూషణం, పెంటమ్మ, మౌనిక, రజిత, మాసన, ప్రవీణ్, పర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కాల్వకు మరమ్మతులు చేపట్టాలని వినతి

బచ్చన్నపేట, జనవరి 30 : మండలంలోని లింగంపల్లి నుంచి పడమటికేశ్వాపూర్ గ్రామాల మధ్యనున్న కాల్వ తెగిపోయినందున మరమ్మతు చేయించాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని రైతులు కోరారు. మంగళవారం బీఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు, పీఏసీఎస్ వైస్‌చైర్‌పర్సన్ మద్దికుంట రాధ, డాక్టర్ మహేశ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రమేశ్ ఆధ్వర్యంలో రైతులు ఎమ్మెల్యే పల్లాకు వినతిపత్రం అందించారు. దీనిపై పల్లా సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, సర్పంచ్ కుందెన మల్లేశం, ఉప సర్పంచ్ భాస్కర్ , పీఏసీఎస్ డైరెక్టర తరిగొప్పుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్/జనగామ చౌరస్తా/దేవరుప్పుల/రఘునాథపల్లి, జనవరి 30: త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు ఓటరుగా దరఖాస్తు చేసుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో వాసం రామ్మూర్తి, జనగామ, దేవరుప్పుల, రఘునాథపల్లి తహసీల్దార్లు వెంకన్న, హుస్సేన్, పురం యుగేందర్ అన్నారు. మంగళవారం వారు వేర్వేరుగా విలేకరులతో మాట్లాడారు. 2020 నవంబర్ 1 తేదీ నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారు ఓటు హక్కు నమోదుకు అర్హులని తెలిపారు. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో వచ్చే నెల 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

భక్తమార్కండేయ విగ్రహం అందజేత

బచ్చన్నపేట, జనవరి 30 : మండలంలోని కొన్నె గ్రామంలో పద్మశాలి కులస్తుల ఆరాధ్యదైవమైన భక్త మార్కండేయస్వామి ఆలయానికి బీఆర్ఎస్ నాయకుడు కోడూరి శివకుమార్ విగ్రహాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కుందారపు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి : ఎంపీపీ



సర్పంచ్‌లను సత్కరిస్తున్న ఎంపీపీ వరలక్ష్మి, అధికారులు

రఘునాథపల్లి, జనవరి 30: గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు అంకితభావంతో పనిచేయాలని ఎంపీపీ మేకల వరలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. వ్యవసాయ అధికారి కాకి శ్రీనివాస్‌రెడ్డి నివేదికను చదివి వినిపిస్తుండగా సభ్యులు రైతుబంధు డబ్బులు ఇప్పటికీ రైతులందరి ఖాతాల్లో జమ కాలేదని ప్రశ్నించారు. భాంజీపేట ఎంపీటీసీ రచ్చ సోమనాథ్ మాట్లాడుతూ గ్రామంలో ఎల్టీ లైన్ వైర్లు కిందికి వేలాడుతున్నాయని, మరికొన్ని కాలనీల్లో విద్యుత్ స్తంభాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కొత్తగా బోర్లు వేసుకొన్న రైతులకు డీడీలు తీసుకొని వారికి విద్యుత్ ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సభ దృష్టికి తెచ్చారు. దీ నిపై ఎంపీపీ స్పందిస్తూ సమస్యల ను పరిష్కరించాలని ఈఏ రాహుల్ ను ఆదేశించారు. మండల కేంద్రంలోని అండర్ పాస్ నుంచి కంచనపల్లికి వెళ్లే బీటీరోడ్డుపై వర్షపు నీరు నిల్వ ఉండడంతో ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోకల శివకుమార్ అ న్నారు. దీనిపై ఆర్‌అండ్‌బీ అధికారులు స్పంది స్తూ త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పదవీకాలం ముగుస్తున్న సర్పంచ్‌లను ఎంపీపీ, అధికారులు ఘనంగా స త్కరించి మెమెంటోలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హసీం, తహసీల్దార్ యు గేందర్, వైస్‌ఎంపీపీ రంగమ్మ, ఏఈలు లక్ష్మీపతి, ఏపీఎం సారయ్య, ఎస్సై రఘుపతి, పశువైద్యాధికారి అశోక్‌రెడ్డి, కొయ్యడ మల్లేశ్, సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, ఎంపీటీసీలు అల్లిబిల్లి కృష్ణ, పేర్ని ఉషా, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్‌వైకే అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా సృజన్‌కుమార్

దేవరుప్పుల, జనవరి 30: నెహ్రూ యువ కేంద్రం జిల్లా శాఖ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా కామారెడ్డిగూడెంకు చెందిన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్‌కుమార్‌ను నియమించారు. ఈ మేరకు కేంద్ర యువజన, క్రీడల శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సృజన్‌కుమార్ మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్రంలో కీలక బాధ్యతలు లభించేలా కృషి చేసిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రేపటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

జనగామ చౌరస్తా, జనవరి 30 : ఇంటర్మీడియట్ జనరల్, ఒకేషనల్ కోర్సు విద్యార్థులకు ఫిబ్రవరి 1 నుంచి 15వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి (డీఐఈవో) బైరి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో 'జిల్లా పరీక్షల నిర్వహణ, పర్యవేక్షణ కమిటీ' (డెక్) సభ్యులు కే ఆంజనేయరాజు, వేముల శేఖర్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రతిరోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ